RNI:TS-28-0030298

తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 252 మంగళవారం, సెప్టెంబర్ 29, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలీ న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోదీ

సహకరించడం లేదు

దేశంలో నార్త్ వర్సెస్ సౌత్ అని కాకుండా గుజరాత్ వర్సెస్ దేశం అన్నట్లుగా ఉందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



హైదరాబాద్, సెప్టెంబర్ 28:నాణ్యమైన విద్య అందించడమే తమ మొదటి ప్రాధాన్యతన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో బ్లూకాలర్ ఉద్యోగాలకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని వెల్లడించారు. దిల్లీలో అస్సాం ప్రతిదిన్ మీడియా నెట్?వర్క్ నిర్వహిస్తున్న 'ది కాంక్లేవ్ 2026'లో పాల్గొన్న సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోదీ సహకరించడం లేదని, ఆర్ఆర్ఆర్‌కు టెండర్ల సమయానికి కేంద్రం అనుమతులను అడ్డుకుందని సీఎం ఆరోపించారు. నార్త్ వర్సెస్ సౌత్ కాదు గుజరాత్ వర్సెస్ దేశం అన్నట్లుగా ఉందని విమర్శించారు. యూపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మోదీ నిధులు గుజరాత్‌కు మళ్లిస్తున్నారని ఆరోపించారు. డీలిమిటేషన్‌లో జనాభా మేరకు సీట్లు పెంచితే పెద్ద రాష్ట్రాలకు మేలని చిన్న రాష్ట్రాలకు నష్టమని తెలిపారు. తాము పేదల వైపు ఉంటే బీజేపీ సంపన్నుల వైపు ఉందని పేర్కొన్నారు.పేదల ఓటు హక్కు తొలగించడానికే ఎస్ఐఆర్ తీసుకొచ్చారని, 2029 ఎన్నికల కోసం దేశంలో 13 కోట్ల ఓట్లు తొలగించారని రేవంత్ ఆరోపించారు. బ్రిటిషర్లు సైమన్ కమిషన్ తెచ్చినట్లు ఈసీని మోదీ వాడుకుంటున్నారని ఆక్షేపించారు. దేశంలో జనాభా తగ్గకుండా ఓట్లు మాత్రమే ఎలా తగ్గుతాయని ప్రశ్నించారు. తనకు వ్యతిరేకంగా ఉన్న ఓట్లు తొలగించాలని మోదీ ప్రయత్నిస్తున్నారని, దేశంలో 20 కోట్ల ఓట్లు తొలగించాలని చూస్తున్నారని వెల్లడించారు. మొత్తం అధికారాలను దిల్లీలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు ఇచ్చారని అన్నారు. మరి బీఎల్ఏలు, బీఎల్వోలు, కలెక్టర్లు ఎందుకని నిలదీశారు. ఎస్ఐఆర్ గోబ్యాక్ అని నినదిస్తూ దేశమంతా ఏకం కావాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.తెలంగాణలో విద్యార్థి సంఘాలు చాలా తక్కువని, లెఫ్ట్, రైట్ సంఘాలున్నాయని సీఎం తెలిపారు. ఎన్ఎస్ఐయూ ప్రభావం పెద్దగా లేదని, ఉత్తర భారతదేశంలో, దక్షిణ భారతదేశంలో రాజకీయాల శైలి వేరని, మా దగ్గర యూనివర్సిటీ లా కాలేజ్, ఆర్ట్స్ కాలేజీ నాయకునిగా ఏబీవీపీలో గెలిచిన వారు తర్వాత కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని గుర్తు చేశారు. యూనివర్సిటీలో విద్యార్థి సంఘంలో ఉన్నా, గ్రామానికి వెళ్లిన తర్వాత ఆ కుటుంబం కాంగ్రెస్‌లోనే ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదని పేర్కొన్నారు. స్టూడెంట్ రాజకీయాల్లో ఏబీవీపీ ప్రభావం ఉంటే రాజకీయాల్లోకాంగ్రెస్ ప్రభావం ఉంటుందని వెల్లడించారు.

ఆసియా క్రీడల్లో ఈషా సింగ్‌కు వెండి పతకం

సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



హైదరాబాద్, సెప్టెంబర్ 28:
జపాన్‌లో జరుగుతోన్న 2026 ఆసియా క్రీడల్లో భారత షూటర్ ఈషా సింగ్ రజత పతకం సాధించిం ది. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఆసియా క్రీడల్లో మహిళల 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో భారత స్టార్ షూటర్, తెలంగాణ ముద్దుబిడ్డ హైదరాబాద్ నగరానికి చెందిన ఈషా సింగ్ వెండి పతకం సాధించడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఐదుసార్లు షూటాఫ్‌లలో ఒత్తిడిని ధైర్యంగా ఎదుర్కొని, స్వల్ప తేడాతో బంగారు పతకాన్ని కోల్పోయినా ఆమె ప్రదర్శన అద్భుతమని ప్రశంసించారు. ఈషా సింగ్ పోరాట స్ఫూర్తి క్రీడాలోకానికి ఆదర్శమని పేర్కొన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికలపై మరెన్నో గొప్ప విజయాలు అందుకొని దేశ ప్రతిష్ఠను, తెలంగాణ కీర్తిని చాటాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆసియా క్రీడాల్లో (సోమవాం ం) జరిగిన ఫైనల్ పోరులో టై బ్రేకర్‌లో చైనా షూటర్ జియావో చేతిలో ఈషా సింగ్ ఓడిపోయింది. స్వర్ణం కోసం చివరి వరకు పోరాడిన ఈషా.. టై బ్రేకర్‌లో మాత్రం 2-3 తేడాతో పరాజయం పాలై.. రజత పతకాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్లో మొత్తం ఆరు షూటాఫ్‌లను ఈషా సింగ్ ఎదుర్కొంది.

కరెంట్ కొరతపై

రాజకీయ దుమారం



హైదరాబాద్:దేశంలో విద్యుత్ ఉత్పత్తి, బొగ్గు సరఫరాపై రాజకీయ చర్చ కొనసాగుతున్న వేళ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ. కిషన్ రెడ్డి పశ్చిమ బెంగాల్ పర్యటన చేపట్టారు. విద్యుత్ కొరతకు సంబంధించి ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను బీజేపీ వర్గాలు ఖండిస్తుండగా.. తక్కువ రుతుపవనాల కారణంగా జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గడం వల్ల విద్యుత్ రంగంపై అదనపు ఒత్తిడి ఏర్పడిందని కేంద్రం చెబుతోంది.ఈ నేపథ్యంలో థర్మల్ పవర్ ప్లాంట్లకు అవసరమైన బొగ్గు సరఫరాను నిరంతరాయంగా కొనసాగించడం కీలకంగా మారింది. విద్యుత్ ఉత్పత్తి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కోల్ ఇండియా బొగ్గు ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి తీసుకెళ్లేందుకు చర్యలు చేపడుతోందని కేంద్ర వర్గాలు వెల్లడిస్తున్నాయి. బొగ్గు లభ్యత, సరఫరా వ్యవస్థ, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ప్లాంట్ల పనితీరుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సెప్టెంబర్ 28న కోల్‌కతాలో ఎఐూ, అల్యూమినియం, సంబంధించిన సమీక్షా కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. సెప్టెంబర్ 29న ఉదయం బొగ్గు సమీక్షా సమావేశంలో పాల్గొని సరఫరా, ఉత్పత్తి పరిస్థితులపై అధికారులతో చర్చించనున్నారు. అనంతరం ఢిల్లీకి తిరుగు ప్రయాణం కానున్నారు.విద్యుత్ డిమాండ్‌ను తీర్చడంలో థర్మల్ విద్యుత్ కీలకంగా ఉన్న నేపథ్యంలో.. బొగ్గు సరఫరా వ్యవస్థపై కేంద్రం దృష్టి పెట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. వర్షాపాతం, జలాశయాల్లో నీటి లభ్యత వంటి అంశాలు జలవిద్యుత్ ఉత్పత్తిపై చూపుతున్న ప్రభావాన్ని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో కిషన్ రెడ్డి సమీక్షలు విద్యుత్ ఉత్పత్తి, బొగ్గు సరఫరాపై కేంద్రం అనుసరిస్తున్న విధానానికి సంబంధించిన తాజా పరిస్థితులను వెల్లడించే అవకాశం ఉంది.

ఐఐటీ బాంబే విద్యార్థి కేసు: 'పరీక్షలో కాపీ కొట్టకుండా ఉండాల్సింది



బాంబే :ఐఐటీ బాంబే విద్యార్థి సాహిల్ వాకడే ఆత్మ హత్య కేసులో పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. ఆత్మహత్యకు ముందు సాహిల్ తన స్నేహితులకు పలు మార్లు ఫోన్ చేసినట్లు తెలిపారు. పరీక్షలో కాపీ కొట్ట కుండా ఉండాల్సిందని సాహిల్ ఓ స్నేహితు రాలి వద్ద విచారం వ్యక్తం చేసినట్లు చెప్పారు. ఈ కేసులో సాహిల్ స్నేహితులు, ఫ్యాకల్టీ, హాస్టల్ సిబ్బంది సహా 25 మందికి పైగా వ్యక్తుల వాంగ్మూలాలను పోలీసులు రికార్డు చేశారు. సాహిల్ ఐఫోన్ డేటాను రికవరీ చేసేందుకు ఫోన్‌ను ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీకి పంపారు. స్థానిక ఫోరెన్సిక్ నిపుణులు ఆ పరికరాన్ని అన్‌లాక్ చేయలేక పోతే, యాపిల్ సంస్థ నుంచి నేరుగా సహాయం కోరవచ్చని అధికారులు సూచిం చారు. సంబంధిత ఖాతా సమాచారాన్ని పంచుకోవాలని వాట్సాప్‌ను అధికారికం గా అభ్యర్థించారు. సీన్ రీకన్‌స్ట్రక్షన్ స్తాయని దర్యాప్తు అధికారులు తెలిపారు.

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలి' -

నెక్లెస్‌రోడ్‌లో కాంగ్రెస్ నేతల నిరసన



హైదరాబాద్:సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ ఏఐసీసీ పిలుపు మేరకు తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్‌లో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.'సర్'పై స్పష్టత ఇవ్వాలిఇందిరా గాంధీ విగ్రహం నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఇందులో టీపీసీసీ మహేశ్?కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, శ్రీధర్ బాబు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితా సవరణపై స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. నెక్లెస్? రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం వద్దకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో ఆ ప్రాంతం సందడిగా మారింది.ఎప్పటికి వారే అధికారంలో ఉండాలని చూస్తున్నారుబీజేపీకి తొత్తుగా వ్యవహరిస్తున్న సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని టీపీసీసీ మహేశ్‌కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం స్వతంత్ర వ్యవస్థలో పారదర్శకత ఉండాలని కానీ ప్రస్తుతం ఈసీ పక్షపాతంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దేశ స్వాతంత్ర్య చరిత్రలో ఇంతటి హీనానికి పాల్పడిన సీఈసీ మరొకరు లేరని అన్నారు. పలు రాష్ట్రాల్లో సర్ పేరుతో గెలవాల్సిన పార్టీ గెలవకుండా ఈసీ కుట్రలు చేసిందని ఆయన ఆరోపించారు. కొన్నేళ్లుగా దేశంలో ఓట్ల చోరీ, సీట్ల చోరీ జరుగుతోందని అన్నారు. మోదీ, అమిత్ షాలకు ప్రజాస్వామ్యం అంటే గౌరవం లేదని, ఎప్పటికీ బీజేపీయే అధికారంలో ఉండాలని వారు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. నియంతలా వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, అమిత్ షాకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రభావం ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉందదని మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఖైరతాబాద్ ఉపఎన్నికలో దిమ్మతిరిగే ఫలితం వస్తుందని చెప్పారు. ఉపఎన్నిక ఫలితం ఎవడు కొడితే మైండ్ బ్లాక్ అవుతుందో అలా ఉంటుందని దానం పేర్కొన్నారు.

బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో పేదల భూములు కొల్లగొడితే

ఊరుకునేది లేదు



హైదరాబాద్: శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కోసం సేకరించిన 5000 ఎకరాల్లో చాలా భూమి ఖాళీగా ఉందని, అక్కడ బుల్లెట్ ట్రైన్ టెర్మినల్ ఎందుకు ఏర్పాటు చేయడం లేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. బుల్లెట్ ట్రైన్‌కు తాము వ్యతిరేకం కాదన్న ఆయన అవసరం ఉన్న మేరకు కాకుండా ఎక్కువ భూములు తీసుకొని దందా చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బహదూర్ గూడా బుల్లెట్ ట్రైన్ బాధిత రైతులతో తెలంగాణ భవన్‌లో కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి, నేతలు సమావేశమయ్యారు.ఫోటోలు తీసుకొని కేసీఆర్‌కు పంపాలితరాలుగా భూములు సాగు చేసుకుంటున్న తమను కబ్జాదారులు అంటున్నారని, పోలీసులతో బెదిరిస్తున్నారని రైతులు వాపోయారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తమకు పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చి చేయలేదని తెలిపారు. సమావేశానికి వస్తున్న రైతుల ఫొటోలను పోలీసులు తీసుకోవడాన్ని తప్పుపట్టిన కేటీఆర్.. తులం బంగారం ఇస్తామని, నెలకు రూ.2,500 ఇస్తామని హామీలు ఇచ్చి మోసం చేస్తే వారి ఫోటోలు పోలీస్ స్టేషన్లలో పెట్టాలని మండిపడ్డారు. పోలీసులు ఫోటోలు తీస్తే ఆ పోలీసుల ఫోటోలు తీసుకొని కేసీఆర్?కు పంపాలని రైతులకు సూచించారు. బహదూర్ గూడ సమస్య కేసీఆర్ దృష్టికి వచ్చి వెంటనే పరిష్కారం చేసే వారన్న ఆయన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఒక్కసారి బహదూర్ గూడ సమస్యను దృష్టికి తీసుకురాలేదని చెప్పారు.

ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్లుగా

గెజిట్ నోటిఫికేషన్



హైదరాబాద్: ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ స్థానం ఖాళీ అయినట్లు అధికారికంగా ప్రకటించే గెజిట్ నోటిఫికేషన్‌ను తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి జారీ చేశారు. సెప్టెంబర్ 26న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత నేపథ్యంలో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా మారింది. తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 18న ఆయనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించింది దానం నాగేందర్ 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖైరతాబాద్ నుంచి గెలిచారు .అయితే 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయనపై ఫిరాయింపు పిటిషన్ దాఖలైంది. ఆ పిటిషన్‌ను విచారించిన తెలంగాణ హైకోర్టు.. 2024 ఏప్రిల్ 23 నుంచే ఆయన ఎమ్మెల్యేగా అనర్హుడని తీర్పు ఇచ్చింది. అదే తేదీ నుంచి ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా పరిగణించాలని పేర్కొంది.

తెలంగాణలో స్థానికత అంశం మరోసారి

స్పష్టత ఇచ్చిన సుప్రీంకోర్టు



హైదరాబాద్: తెలంగాణలో స్థానికత అర్హత సాధించడానికి నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాస నిబంధన తప్పనిసరి అని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. ఈ నిబంధన ఏకపక్షంగా ఉందంటూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ, రాష్ట్రపతి ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది.జెల్లా అంకిత అనే విద్యార్థిని దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ పి.ఎస్. నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. అర్హత పరీక్షకు ముందు వరుసగా నాలుగేళ్ల పాటు తెలంగాణలో విద్యాభ్యాసం చేసి ఉండాలన్న నిబంధనను పిటిషనర్ సవాల్ చేశారు. అయితే, ఈ వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సంబంధిత జీవోను సమర్థించింది.ఎంబీబీఎస్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు స్థానిక రిజర్వేషన్ పొందాలంటే, విద్యార్థి క్వాలిఫె ాయింగ్ పరీక్షకు ముందు కనీసం నాలుగేళ్ల పాటు తెలంగాణలోనే చదివి ఉండాలని ధర్మా సనం స్పష్టం చేసింది. గతంలో జస్టిస్ బి.ఆర్. గవాయ్ ధర్మా సనం వెలువరించిన తీర్పును ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, దానిని న్యాయస్థానం పునరుద్ఘాటించింది.ఈ తీర్పుతో తెలంగాణలో స్థానికతకు సంబంధించిన నిబంధనలపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడినట్లయింది. అనే నిబంధన చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతుందని, దీనిని కచ్చితంగా ని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

మహిళా వార్డు మెంబర్ ఇంటిపై సర్పంచ్ అనుచరుల దాడి

- వికారాబాద్ జిల్లా మాదిరెడ్డిపల్లిలో తీవ్ర ఉద్రిక్తత



నవాబుపేట్, సెప్టెంబర్ (తెలంగాణ డైలీ న్యూస్) :
వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం మాదిరెడ్డిపల్లి గ్రామంలో రాజకీయ విభేదాలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. భారతీయ జనతా పార్టీకి చెందిన మహిళా వార్డు మెంబర్ ఇంటిపై కాంగ్రెస్ సర్పంచ్ వర్గీయులు గునపాలు, ప్రాణాంతక ఆయుధాలతో బీభత్సం సృష్టించారు. ?రాజకీయ కక్షలతోనే ఈ దాడి జరిగినట్లు బాధితులు తీవ్ర ఆరోపణలు చేశారు. వార్డు మెంబర్ కుమారుడు బీజేపీ యువ మోర్చాలో క్రియాశీలకంగా పనిచేస్తుండటమే అధికార పార్టీ నేతల కంటగింపుకు ప్రధాన కారణమని తెలిపారు. ఈ కక్షతోనే సర్పంచ్ కిష్టయ్య, చాకలి రామచంద్రి మరికొంతమంది గ్రామస్తులు కలిసి దారుణానికి ఒడిగట్టారని వెల్లడించారు. ?శనివారం రాత్రి జరిగిన ఈ దాడిలో ఇంటి ప్రధాన గేటు, తలుపులు, గృహోపకరణాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. తమను హతమార్చే లక్ష్యంతోనే దుండగులు ఆయుధాలతో దాడికి దిగారని బాధిత కుటుంబం వాపోయింది. తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని వేడుకుంటోంది.ఘటన జరిగి మూడు రోజులు గడుస్తున్నా పోలీసులు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో కేసు నమోదు చేయకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి. బాధితులు ఫిర్యాదు చేసినా ఎస్ఐ ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. నిందితులను కాపాడేందుకు ఎస్ఐ ప్రయత్నిస్తున్నారని, బాధితులపైనే రాజీ చేసుకోవాలని తీవ్ర స్థాయిలో ఒత్తిడి తెస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఈ ఘటనపై కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికార మదంతో గ్రామాల్లో దౌర్జన్యాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ గుండాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలపై దాడులు చేయడం హేయమైన చర్య అని మండిపడ్డాయి. ?బాధిత కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. దాడులకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు పొందిన ఉపాధ్యాయుడికి - ఘన సన్మానం



పరిగి, సెప్టెంబర్ (తెలంగాణ డైలీ న్యూస్) : వికారాబాద్ జిల్లా పరిగి మండలం మిట్ట కోడూరు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న శ్రీ నీరటి నరసింహులు గారికి జిల్లా స్థాయిలో 'ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు' వరించింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీ బుద్ధదేవ్ గారి అధ్యక్షతన, ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది సంయుక్తంగా ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ?ఈ సన్మాన కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు శ్రీ బుద్ధదేవ్ గారు మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో ఈ అవార్డు లభించడం ద్వారా ఉపాధ్యాయునిగా మీ బాధ్యత మరింత పెరిగిందన్నారు. విద్యార్థులకు సృజనాత్మకతతో కూడిన బోధన అందిస్తూ, మరింత బాధ్యతాయుతంగా పనిచేసి విద్యార్థుల ప్రగతిని పెంపొందించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, లక్నాపూర్ శ్రీనివాస్, మధుసూదన్ రావు, కృష్ణయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

యువతలో ప్రశ్నించే తత్వమే భగత్ సింగ్‌కు నిజమైన నివాళి..

- సీపీఎం నేత ఎం. వెంకటయ్య



పరిగి, సెప్టెంబర్ 29 (తెలంగాణ డైలీ న్యూస్) : భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని పరిగి పట్టణంలో సీపీఎం పరిగి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ?ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య మాట్లాడుతూ, భగత్ సింగ్ కేవలం దేశ స్వాతంత్ర్యం కోసం మాత్రమే కాకుండా సామాజిక, ఆర్థిక అసమానతలు లేని సమసమాజం కోసం పోరాడిన గొప్ప విప్లవ యోధుడు అని కొనియాడారు. యువతలో శాస్త్రీయ ఆలోచన, ప్రశ్నించే తత్వం, సామాజిక బాధ్యతను పెంపొందించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. దేశంలో పేదలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, శ్రామికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు. కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం, అలాగే ఉపాధి, విద్య, వైద్యం మరియు భూమి హక్కుల సాధన కోసం ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని స్పష్టం చేశారు. భగత్ సింగ్ కలలు కన్న దోపిడీ, వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం యువత ముందుకు రావాలని, ఆయన త్యాగాలు ఎప్పటికీ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ?ఈ కార్యక్రమంలో సీపీఎం పరిగి ఏరియా కమిటీ నాయకులు ఎండీ హబీబ్, హెచ్. సత్యయ్య, రఘురాం, సీహెచ్ సత్యయ్య, మొగులయ్య, మోహన్, నర్సిములు, వెంకటయ్య, యాదగిరి, చీమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరిగిలో మున్సిపల్ సాధారణ సమావేశం

- వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కౌన్సిలర్లు



పరిగి , సెప్టెంబర్ 29 :(తెలంగాణ డైలీ న్యూస్) :
పరిగి పట్టణంలో మున్సిపల్ సాధారణ సమావేశం అత్యంత ప్రశాంత వాతావరణంలో, అభివృద్ధి చర్చలతో విజయవంతంగా ముగిసింది. మున్సిపల్ చైర్ పర్సన్ రజిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పట్టణంలోని ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ?ఈ సమావేశంలో పట్టణ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా అనేక కీలక అంశాలను ప్రవేశపెట్టారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ, పరిగి పట్టణాన్ని అన్ని రంగాల్లోనూ ఆదర్శంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. పట్టణ ప్రజల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. ?ముఖ్యంగా తాగునీటి సరఫరా, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ మరియు రోడ్ల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై సభలో కూలంకషంగా చర్చించి, వివిధ అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. పట్టణంలోని ప్రతి గృహానికి మెరుగైన తాగునీరు అందించేందుకు కొత్త పైప్‌లైన్ల నిర్మాణ పనులను చేపట్టాలని నిర్ణయించారు. మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి తీర్మానం చేశారు. కాలనీల్లో వర్షపు నీరు నిలవకుండా ఉండేందుకు నూతన కల్వర్టులు మరియు సీసీ డ్రైన్ల నిర్మాణానికి కూడా అంగీకరించారు.?రాత్రి సమయాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా వీధి దీపాలు కొనుగోలు చేయడానికి సభలో నిర్ణయం తీసుకున్నారు. అలాగే, పట్టణంలోని పలు వార్డులలో విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు మరియు ఫిట్ వైర్ వేసే నిమిత్తం విద్యుత్ శాఖకు తగిన మొత్తాన్ని చెల్లించాలని కౌన్సిల్ తీర్మానించింది. పట్టణ సౌందర్యంలో భాగంగా ప్రధాన కూడళ్లలో స్వాగత బోర్డులు ఏర్పాటు చేయాలని, లేఔట్లలోని పార్కు స్థలాలను కబ్జాల నుండి కాపాడుకోవడానికి రక్షణ బోర్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్, అన్ని వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కాలనీ యూత్ సొంతం చేసుకున్న గణనాధుని లడ్డు..



దోమ, సెప్టెంబర్ 29 (తెలంగాణ డైలీ న్యూస్) : వికారాబాద్ జిల్లా దోమ మండలం శివారెడ్డిపల్లి గ్రామంలో వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా ముగిశాయి. ఇందులో భాగంగా నిర్వహించిన గణనాధుని లడ్డు వేలంపాటలో బీసీ కాలనీ యూత్ అందరూ కలిసి ఐకమ్యంతో రూ. 73,000 వేలం పాట పాడి లడ్డును దక్కించుకున్నారు. ?గత రెండేళ్లుగా ఈ లడ్డును కాలనీకి చెందిన సత్యం దక్కించుకోగా... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా మా కాలనీకి చెందిన సత్యం అన్న లడ్డును దక్కించుకుంటూ వస్తున్నారు. కానీ ఈసారి మా బీసీ కాలనీ యూత్ అంతా కలిసి ఒకే తాటిపై నిలవాలని నిర్ణ యించుకున్నాం. మా అందరి ఐక్యతకు ప్రతీకగా ఈ లడ్డును రూ. 73,000 కు దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉంది. గణనాధుని ఆశీస్సులు ఎల్లప్పు డూ మా కాలనీ ప్రజలందరిపై ఉండాలని మనసారా కోరుకుంటున్నాం. భవిష్యత్తులోనూ మా కాలనీ అభివృద్ధి కోసం, ఇలాంటి వేడుకల కోసం యూత్ అంతా ఇలాగే ఐక్యంగా ముందుంటాం." అని యూత్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ బీసీ కాలనీ యూత్, కాలనీ వాసులతో పాటు గ్రామ ప్రజలు, గ్రామ నాయకులు గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలని జర్నలిస్టుల నిరసన..

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై భగ్గుమన్న జర్నలిస్టు సంఘాలు.
- క్షమాపణ చెప్పకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తాం
- అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు

పరిగి, సెప్టెంబర్ 29 (తెలంగాణ డైలీ న్యూస్) : జర్నలిస్ట్ యూనియన్ ల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ జిల్లా పరిగిలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ పరిగి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జర్నలిస్టులు నిరసన చేపట్టారు. ?పరిగి బస్టాండ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ప్లకార్డులు చేతబూని జర్నలిస్టులు మౌన ప్రదర్శన నిర్వహించారు.అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి తమ నిరసనను శాయుత మార్గంలో తెలియజేశారు.పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి బహుజన జర్నలిస్టులు, జర్నలిస్ట్ యూనియన్ల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ సమాజానికి ఎమ్మెల్యే బేషరతుగా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ?ఎమ్మెల్యే వ్యవహారశైలి పూర్తిగా అప్రజాస్వామి కంగా ఉందని, జర్నలిస్టుల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.?ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకువచ్చే బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులపై కక్షసాధింపు ధోరణి సరైంది కాదని హితవు పలికారు.?స్థానిక ఎమ్మెల్యే అనుసరిస్తున్న తీరుపై జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందని స్పష్టం చేశారు.హక్కుల కోసం, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేసే జర్నలిస్ట్ యూనియన్లను రాజకీయాలతో ముడిపెట్టి మాట్లాడటం తగదని హేళన చేశారు.సమాజంలో నాలుగో స్తంభంగా ఉంటూ నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడటం బాధాకరమని అన్నారు. ప్రజాప్రతినిధిగా ఉండి బాధ్యతారహితంగా మాట్లాడిన ఎమ్మెల్యే వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడే హక్కు ఎవరికీ లేదని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సహించేది లేదని హెచ్చరించారు. జర్నలిస్ట్ యూనియన్లపై చేసిన రాజకీయ విమర్శలు, అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.తమ న్యాయమైన డిమాండ్లపై స్పందించి ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలని పునరుద్ఘాటించారు. ?లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ?అవసరమైతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని, ప్రజాస్వామ్య మార్గంలోనే తగిన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ఈ మౌన ప్రదర్శన కార్యక్రమంలో పలువురు బహుజన జర్నలిస్టులు, వివిధ యూనియన్ల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి:ముధోల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్



ముధోల్, సెప్టెంబర్ 28: ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈసందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అధ్యాపకులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. ఆయన చేసిన ప్రాణత్యాగానికి గుర్తుగా దేశం ఆయనను 'షహీద్ భగత్ సింగ్'గా గౌరవిస్తోందని విద్యార్థులకు వివరించారు. నేటి యువత ఆయన దేశభక్తిని, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు: అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశం



ముధోల్ (నిర్మల్ అర్బన్),సెప్టెంబర్ 28 ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యల పరిష్కారంలో అధికారులు ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించవద్దని నిర్మల్ జిల్లా ఇన్‌ఛార్జ్ అదనపు కలెక్టర్ రాథోడ్ రమేశ్ స్పష్టం చేశారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమానికి జిల్లాలోని వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.బాధితుల నుంచి ఆయన స్వయంగా అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడారు.ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా,అధికారులు స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు.నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా భూ సమస్యలు,సంక్షేమ పథకాలు,రేషన్ కార్డులు, మరియు ఇతర స్థానిక సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకుండా ఇబ్బందులను నివారించాలని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు

ఈసీ కమిషనర్ జ్ఞానేశ్వర్ వెంటనే వైదొలగాలి: ఎమ్మెల్యే బొజ్జ పటేల్ ఆగ్రహం

-- నిర్మల్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉధృత నిరసనలు

-- ఎన్నికల అధికారి దిష్టిబొమ్మ దహనం.. కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పణ



ముధోల్ (నిర్మల్ అర్బన్), సెప్టెంబర్ 28.: కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కమిషనర్ జ్ఞానేశ్వర్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డీసీసీ అధ్యక్షులు,స్థానిక ఎమ్మెల్యే బొజ్జ పటేల్ డిమాండ్ చేశారు.ఎన్నికల నిర్వహణలో పారదర్శకత లోపించిందని,ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో ఈసీ వైఫల్యం చెందిందని ఆయన మండిపడ్డారు.

నిర్మల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆర్డీవో కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించాయి.ఈ సందర్భంగా ఈసీ తీరుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీవ్రస్థాయిలో నినాదాలు చేశారు. అనంతరం ఎన్నికల కమిషనర్ దిష్టిబొమ్మను రోడ్డుపై దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ క్రమంలో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.అనంతరం ఎమ్మెల్యే బొజ్జ పటేల్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం జిల్లా కలెక్టరేట్‌కు తరలివెళ్లింది.ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని,బాధ్యుడైన కమిషనర్‌ను పదవి నుంచి తొలగించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ అధికారులకు వినతిపత్రం (మెమోరాండం) సమర్పించారు.ఈ నిరసన కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ శ్రీహరిరావు,మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఒత్తిళ్లకు తలొగ్గి ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టేలా ఈసీ నిర్ణయాలు ఉండటం శోచనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల పోరపాటుతో నిలిచిపోయిన పెన్షన్..

- న్యాయం చేయాలని ఎంపీడీవోకు విజ్ఞప్తి!



పూడూర్, సెప్టెంబర్ 29 (తెలంగాణ డైలీ న్యూస్) : వికారాబాద్ జిల్లా పూడూరు మండలం మేడిపల్లి కలాన్ గ్రామానికి చెందిన తుమ్మలపల్లి రజిత అనే నిరుపేద మహిళ తనకు ప్రభుత్వ వితంతు పెన్షన్ ఇప్పించాలని కోరుతూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... రజిత భర్త రామచంద్రయ్య ఏడాది క్రితం అనారోగ్యంతో మరణించారు. ?భర్తను కోల్పోయి రోడ్డున పడ్డ ఆ కుటుంబానికి ప్రభుత్వ ఆసరాగా నిలుస్తుందని ఆశించిన రజిత, వితంతు పెన్షన్ కోసం మేడిపల్లి కలాన్ గ్రామ పంచాయతీలో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్నారు. గ్రామ సర్పంచ్ పల్లవి రాజు, పంచాయతీ కార్యదర్శి పావని ఈ దరఖాస్తును పూడూరు మండల పరిషత్ కార్యాలయం లో అందజేశారు. అయితే, అక్కడి ఆపరేటర్ల నిర్లక్ష్యం కారణంగా రజిత దరఖాస్తు ఆన్‌లైన్ సిస్టమ్‌లో అప్‌లోడ్ కాకపోవడంతో ఆమె పేరు లబ్ధిదారుల జాబితాలోకి రాలేదు.గత వారం మేడిపల్లి గ్రామానికి పెన్షన్ వెరిఫికేషన్ అధికారులు వచ్చి అర్హులైన అందరి ఫోటోలు, వివరాలు సేకరించారు. ఆ జాబితాలో తన పేరు లేకపోవ డంతో రజిత తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

– ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అధికారులకు విజ్ఞప్తి..

ఈ సమస్యపై బాధితురాలు మేడిపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ ఏసు మాదిగను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన ఆయన, బాధిత మహిళ రజితను వెంటబెట్టుకుని పూడూరు మండల ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లారు. గ్రామ సర్పంచ్ పల్లవి రాజు, పంచాయతీ కార్యదర్శి పావనిల సమక్షంలో జరిగిన పొరపాటును ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. ఆన్‌లైన్ నమోదులో జరిగిన తప్పును వెంటనే , రజితకు న్యాయం చేయాలని కోరారు.

– న్యాయం చేయకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం..

బాధితురాలి గోడును ఆలకించిన ఎంపీడీవో, స్పందించి త్వరలోనే సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఒకవేళ అధికారుల నుంచి స్పందన రాకపోతే, ఈ విషయాన్ని నేరుగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ ఏసు మాదిగ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ మాదిగ, కార్యవర్గ సభ్యులు ప్రకాష్ మాదిగ, నాయకులు చందర్ మాదిగ, రజిత మాదిగ, రవి మాదిగ, కిష్టయ్య మాదిగ, నరసింహ మాదిగ, మొగులయ్య మాదిగ పాల్గొన్నారు.

లీడర్ల డైరెక్షన్.. పోలీసుల యాక్షన్..

- కాంగ్రెస్ నేత బట్టలూడదీసి కొట్టి, వీడియో కాల్స్ చేసి పైశాచికానందం
- 26 ఏళ్లు పార్టీ కోసం కష్టపడితే ఇచ్చే గౌరవం ఇదేనా?..
- ఎస్పీ వెంటనే స్పందించి న్యాయమైన విచారణ జరపాలని డిమాండ్
- దాడి చేయించిన కాంగ్రెస్ గుండాలపై, పోలీసులపై చర్యలు తీసుకోవాలి ..
- పరిగి టౌన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బాధితుడు బుర్కని బాలకృష్ణ



పరిగి, సెప్టెంబర్ 29 (తెలంగాణ డైలీ న్యూస్) :

తనకు, తన కుటుంబానికి న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యమంటూ కన్నీటిపర్యంతమైన ఓ నికార్సైన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబం వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో అత్యంత తీవ్ర ఉద్రిక్తతకు దారితీసిన ఒక సంచలన ఘటన వెలుగులోకి వచ్చింది. అధికార బలంతో కొందరు పోలీసులు పూర్తిగా రెచ్చిపోయి తనపై అమానుషంగా ప్రవర్తించారని, తనను బట్టలూడదీసి విచక్షణారహితంగా కొట్టి దారుణమైన చిత్రహింసలకు గురిచేశారని పరిగి టౌన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బుర్కని బాలకృష్ణ (బాలు) మీడియా ముందు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తనకు, తన భార్య పిల్లలకు వెంటనే న్యాయం జరగకపోతే అందరం ఆత్మహత్యే చేసుకుంటామని ఆయన హెచ్చరించడం స్థానికంగా కలకలం రేపింది. వినాయక నిమజ్జనం ఉత్సవాల సమయంలో పిఎసిఎస్ చైర్మన్ పార్థసారథికి, టౌన్ వైస్ ప్రెసిడెంట్ బుర్కని బాలకృష్ణ, కు మధ్య చిన్నపాటి వాగ్వాదం చోటుచేసుకుంది. ?ఇరువర్గాల మధ్య జరిగిన ఈ చిన్న వివాదం తర్వాత, బాలకృష్ణ కుటుంబం స్వయంగా వెళ్లి కాళ్లు పట్టుకొని మరి పార్థసార థికి క్షమాపణలు కూడా చెప్పారు. అయినప్పటికీ, వివాదం సర్దుమణిగిందని భావిస్తున్న తరుణంలో పోలీసులు ఏమాత్రం సంయమనం పాటించకుండా ఏకపక్షంగా వ్యవహరించారు. ?నన్ను బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తరలించి ?పోలీస్ స్టేషన్‌లో బాలకృష్ణ పట్ల పోలీసులు అత్యంత హేయంగా ప్రవర్తించారు. ఆయన బట్టలు ఊడదీసి, రెండు గంటల పాటు విచక్షణారహితంగా కొట్టి తీవ్రమైన చిత్రహింసలకు గురిచేశారు.

– వీడియో కాల్ చేసి మరీ పైశాచికానందం..

పోలీసులు తనను కొడుతున్న సమయంలో మరింత దారుణమైన చట్టవిరు ద్ధమైన చర్యకు పాల్పడ్డారని బాధితుడు బాలు తీవ్రంగా వాపోయారు. పరిగి సీఐ కొండల్ రెడ్డి తనను లాఠీలతో కొడుతుండగా.. అదే సమయంలో మున్సిపల్ చైర్మన్ భర్త వెంకటేష్, పిఎసిఎస్ చైర్మన్ పార్థసారథి, మాజీ కౌన్సిలర్ మల్లేష్, లకు వీడియో కాల్ చేసి చూపించారని ఆయన ఆరోపించారు. స్థానిక నాయకుల కనుసన్నల్లో, వారి ఉసిగొల్పడం వల్లే పోలీసులు ఈ పైశాచిక చర్యకు పాల్పడ్డారని ఆయన మండిపడ్డారు

–26 ఏళ్ల సేవకు దక్కిన ప్రతిఫలమిదా..

గత 26 ఏళ్లుగా తాను కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో నిబద్ధతతో, సైనికుడిలా పనిచేశానని బాలకృష్ణ గుర్తుచేసుకున్నారు. పరిగి ఎమ్మెల్యే గెలుపు కోసం, పరిగి మున్సిపల్ చైర్మన్ గెలుపు కోసం తాను రేయింబవళ్లు కష్టపడ్డానని తెలిపారు. పార్టీ కోసం ఇన్ని సంవత్సరాలు ప్రాణాలొచ్చి పనిచేస్తే నాయకులు, పోలీసులు తనకిచ్చిన గౌరవం ఇదేనా? అంటూ ఆయన కన్నీటిపర్యంత మయ్యారు. వారు నన్ను తిడితే నేను వారిని తిట్టాను.. కానీ వాళు తిట్టిన దాన్ని పట్టించుకోని పోలీసులు, నన్ను తప్పు పట్టి, పార్థసారథిని తిట్టావంటూ పోలీస్ స్టేషన్‌కు పిలిపించుకుని ఇంత దారుణంగా కొట్టడానికి అసలు కారణమేంటి?" అని ఆయన నిలదీశారు.

– నాపైన కక్ష కట్టడానికి కారణం ఎవరు?

పరిగి పట్టణంలో తనపై కొందరు నాయకులు ముమ్మరంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని బాలకృష్ణ ఆరోపించారు. పిఎసిఎస్ చైర్మన్ పార్థసారథి, ?మాజీ కౌన్సిలర్ మల్లేష్, ?మున్సిపల్ చైర్మన్ భర్త వెంకటేష్ వీరంతా తనపై ఏ కక్షతో ఈ దారుణానికి ఒడిగట్టారని ఆయన ప్రశ్నించారు. పరిగి పట్టణంలో కొందరు కాంగ్రెస్ నాయకులు గుండాగిరి చేస్తుంటే, ప్రజలకు న్యాయబద్ధంగా రక్షణ కల్పించాల్సిన పోలీసులే వారికి తొత్తులుగా మారి తనపై దాడి చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన నిలదీశారు.

ఎస్పీ వెంటనే స్పందించి న్యాయమైన విచారణ జరపాలి – బాధితుడు

ఈ దుర్ఘటనపై వికారాబాద్ జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి సమగ్రమైన మరియు న్యాయమైన విచారణ జరపాలని బుర్కని బాలకృష్ణ డిమాండ్ చేశారు. ?తనపై విచక్షణారహితంగా దాడి చేసిన పోలీసులపై శాఖాపరమైన మరియు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ?అలాగే పోలీసులను అడ్డుపెట్టుకొని తనపై దాడి చేయించిన కొంతమంది కాంగ్రెస్ గుండాలపై, నాయకులపై కూడా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

– న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యం..

తనకు, తన కుటుంబానికి తక్షణమే న్యాయం జరగాలని బాలు డిమాండ్ చేశారు. ఒకవేళ తనకు సరైన న్యాయం జరగకపోతే తాము బతకలేమని, తన భార్య పిల్లలతో సహా ఆత్మహత్యే చేసుకుంటామని ఆవేదన వ్యక్తం చేశారు.పరిగి పట్టణంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులే కొందరికి కొమ్ముకాస్తూ సామాన్య కార్యకర్తలను, నాయకులను అణచివేసే ప్రయత్నం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ?ఈ ఘటనపై తాను త్వరలోనే మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తానని బాలకృష్ణ స్పష్టం చేశారు.

నవంబరు 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి మూడేళ్లు పూర్తయిన పట్టభద్రులు ఓటర్లుగా నమోదుకు అవకాశం ఉంది.

హైదరాబాద్ :వరంగల్-ఖమ్మం-నల్గొండ, మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ల నమోదు ప్రక్రియకు ఎన్నికల సంఘం అధికారులు నేడు నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఈ ఏడాది నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తి చేసి మూడేళ్ల కాలం పూర్తయిన పట్టభద్రులు మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉంది. ఇందుకు గానూ ఓటరు వివరాలతో కూడిన ఫారం-18 నింపాల్సిన ప్రక్రియ ఉంటుంది. నవంబర్ 6వ తేదీ వరకు ఓటర్ల నమోదుకు ఎన్నికల అధికారులు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా కూడా అప్లికేషన్దీఈవోలు, ఈఆర్వోలు, ఏఈఆర్వోల ఆఫీస్?ల వద్ద ఫారం-18 పత్రాలను అందుబాటులో ఉంచను న్నారు. పోస్టు ద్వారా కూడా ఈఆర్వోలు, ఏఈఆర్వోలకు అప్లికేషన్లను పంపించవచ్చు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా కూడా అప్లికేషన్ ఫారాన్ని సమర్పించే వెసులుబాటు ఉంది.వరంగల్-



ఖమ్మం-నల్గొండ, మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల గడువు 2027 మార్చితో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 17న ఓటర్ల జాబితా షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు విడుదల చేశారు. రెండు పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదుకు రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ ఎమ్మెల్సీ స్థానాలను ప్రధాన పార్టీలు కీలకమైన సవాలుగా తీసుకు ంటున్నాయి. ఆన్‌లైన్‌వైపే మొగ్గుఇ ప్పటికే ఓటర్ల నమోదుకు చేపట్టాల్సిన వ్యూహాలపై ప్రధాన పార్టీలు ఎక్కువగానే దృష్టి సారిం చాయి. ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసే విధంగా ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని గ్రామాల వారీగా డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు పూర్తయిన వారిని పార్టీల నాయకులు గుర్తిస్తున్నారు. మండల కేంద్రాల్లో ప్రత్యేక ల్యాప్‌టాప్‌లతో శిబిరాలను ఏర్పాటు చేసి ఆన్‌లైన్‌లో వారి పేర్లను నమోదు చేసేలా మమ్మర సన్నాహాలు చేస్తున్నారు.ఈఆర్వో, డీఈవో కార్యాలయాల్లో అప్లికేషన్ పత్రాలుమరోవైపు ఉపాధ్యాయ సంఘాలు కూడా టీచర్లను గుర్తించి ఆన్‌లైన్‌లో ఓటు కోసం నమోదు చేయించే విధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. చాలా మంది పట్టభద్రులు ఆన్‌లైన్ ద్వారా ఓటరు నమోదు వైపు మొగ్గు చూపుతారనే అంచనా వేస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఫారం-18 నింపిన తర్వాత ప్రింట్ తీసి స్థానిక ఎన్నికల అధికారులకు ఆ పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. మరోవైపు ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే వారికి ఈఆర్వో, డీఈవో కార్యాలయాల్లో అప్లికేషన్ పత్రాలను అందుబాటులో ఉంచుతామని ఎన్నికల నమోదు అధికారులు పేర్కొంటున్నారు.రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణఅయితే ఇంతవరకు ఈ పత్రాలు జిల్లాలకే చేరకపోవడం గమనార్హం. ఈ పత్రాలు ఎన్నికల అధికారుల కార్యాలయాలకు చేరడానికి రెండు, మూడు రోజులు పట్టే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మరోవైపు ప్రస్తుతం రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న వారికి నోటీసుల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో రెండు పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఎన్నికల అధికారులు ఓటర్ల నమోదుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని పట్టభద్రులు భావిస్తున్నారు.

బిల్లులు ఇస్తారా ఇవ్వరా.. డిప్యూటీ సీఎం భట్టి ఛాంబర్ ముందు కాంట్రాక్టర్ల ఆందోళన.



హైదరాబాద్ :కాంగ్రెస్ సర్కార్ పాలనలో ఉద్యోగుల తోపాటు కాంట్రాక్టర్లకు కష్టాలు తప్పడం లేదు. ఇప్పటికే పెండి ంగ్ బకాయిలు విడుదల చేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు ఆందోళన చేపడుతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నాం. సెక్రటేరియట్ ముందు కూడా ఇప్పటికే ఉద్యోగులంతా నిరసన కూడా వ్యక్తం చేశారు. తాజాగా కాంట్రాక్టర్లు, రిటైర్డ్ ఉద్యోగులు మరోసారి ఆందోళన బాట పట్టారు.సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఛాంబర్ ముందు మరోసారి కాంట్రాక్టర్లు, రిటైర్డ్ ఉద్యోగుల ఆందోళన నిర్వహించారు. తాము ఎన్నిసార్లు కాళ్లరిగేనా తిరిగినా భట్టి విక్రమార్క కలవడం లేదని.. ఏళ్లు గడుస్తున్నా బిల్లులు రావడం లేదని కాంట్రాక్టర్లు, రిటైర్డ్ ఉద్యోగులు వాపోయారు. బిల్లులు ఇస్తారా ఇవ్వరా.. తమకు భట్టితో అపాయింట్‌మెంట్ ఇప్పించే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని రిటైర్డ్ ఉద్యోగులు భీష్మించుకుని కూర్చోవడంతో పోలీసులు వారించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, రిటైర్డ్ ఉద్యోగులు, కాంట్రాక్టర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. 2024 ఆగస్టు 3న చనిపోయారు. ఈ రోజు వరకు రూపాయి కూడా రాకపోతే కుటుంబం ఎట్లా బతకాలి. ప్రభుత్వ ఉద్యోగం చేసుకునేది ఎందుకు సార్. ఎట్లా బతకాలి సార్ అంటూ రిటైర్ ఉద్యోగి కుటుంబ సభ్యుడొకరు ఆందోళన వ్యక్తం చేశాడు.

కరెంట్ సమస్యపై ఆగ్రహం.. విద్యుత్ ఉద్యోగిపై కర్రతో దాడి



హైదరాబాద్, సెప్టెంబర్ 28: నగరంలోని సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యుత్ ఉద్యోగిపై వినియోగదారుడి దాడి ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. సరూర్‌నగర్ పోచమ్మబాగుకు చెందిన శివ ఇంట్లో కరెంట్ నిలిచిపోయింది. కరెంట్ సమస్యపై సంబంధిత విద్యుత్ అధికారులకు అతడు ఫిర్యాదు చేశారు. అయితే ఇతర పనుల్లో విద్యుత్ అధికారులు ఉండటంతో సరఫరా పునరుద్ధరణలో ఆలస్యమైంది. పలుమార్లు ఫోన్ చేసినా సమస్య పరిష్కరించలేదంటూ శివ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. నేరుగా సరూర్‌నగర్ విద్యుత్ ఏఈ కార్యాలయానికి చేరుకున్నారు.కరెంట్ సమస్యపై కార్యాలయంలో ఆపరేటర్‌తో వాగ్వాదానికి దిగాడు. విషయం తెలుసుకున్న వెంటనే ఏఈతో పాటు విద్యుత్ ఉద్యోగి రాజిరెడ్డి కార్యాలయానికి చేరుకున్నారు. సమస్య ఏంటని రాజిరెడ్డి ప్రశ్నించడంతో శివ మరింత ఆగ్రహానికి గురయ్యాడు. విద్యుత్ ఉద్యోగిని తీవ్ర పదజాలంతో దూషించడంతో పాటు అక్కడే ఉన్న కర్ర తీసుకుని దాడి చేశాడు. ఈ దాడిలో రాజిరెడ్డికి గాయాలయ్యాయి. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై సరూర్‌నగర్ పోలీసులకు విద్యుత్ ఉద్యోగి ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

'దిశ' ఘటన జరిగిన చోట మరో దారుణం - ప్రయాణికురాలిపై లైంగిక దాడికి యత్నించిన క్యాబ్ డ్రైవర్

హైదరాబాద్ :హైదరాబాద్ నగర శివారులో దారుణ ఘటన చోటుచేసుకుంది. శంషాబాద్ సమీపంలోని దిశ ఘటన జరిగిన ప్రదేశంలో ఓ మహిళపై క్యాబ్ డ్రైవర్ లైంగిక దాడికి యత్నించడం కలకలం రేపింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళితే,నల్గొండ జిల్లా దేవరకొం డలోని శివాజీనగర్‌కు చెందిన ఓ మహిళ ఈ నెల 26వ తేదీన సాయంత్రం 6 గంటలకు ఓ క్యాబ్?లో జడ్చర్ల నుంచి హైదరాబాద్?కు బయల్దేరింది. హైదరాబాద్ సమీపంలోని తుండుపల్లి వద్ద అంటే 2019లో దిశ ఘటన జరిగిన ప్రదేశంలోని టోల్ ప్లాజా వద్ద డ్రైవర్ ఉన్నట్టుండి ఒకేసారి కార్ రూట్ మార్చాడురూ. 60 వేల నగదుతో పాటు ఓ బ్యాగుతో పరార్‌కొత్వాల్‌గూడ సమీపంలో నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లిన క్యాబ్? డ్రైవర్, పథకం ప్రకారం ఆ మహిళపై లైంగిక దాడికి యత్నించాడు. దీంతో బాధితురాలు ప్రతిఘటించింది. తీవ్ర భయాందోళనకు గురై క్యాబ్ నుంచి కిందకు దిగి గట్టిగా కేకలు వేసింది. దీంతో భయాందోళనకు గురైన క్యాబ్?



డ్రైవర్? అక్కడి నుంచి కారు తీసుకుని వేగంగా పరార్? అయ్యాడు. బాధితురాలి బ్యాగులో రూ.60 వేలు ఉండగా, ఆ బ్యాగ్? కారులోనే ఉండిపోయింది. ఈ ఘటనపై బాధితురాలు శంషాబాద్ రాజీవ్ గాంధీ ఎయిర్?పోర్టు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పరారీలో ఉన్న నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీ, ఇతరత్రా ఆధారాలు నిందితుడిని చూస్తే గుర్తు పట్టగలనని బాధిత మహిళ పోలీసులతో చెప్పిం ది. దీంతో పోలీసులు టోల్‌గేట్ వద్ద సీసీటీవీ ఫుటేజీలు, ఇతరత్రా ఆధారాలను సేకరిస్తున్నారు. తన బ్యాగులో రూ.60 వేలు ఉన్నా యని, ఎలాగైనా తన డబ్బులు తనకు ఇప్పించాలని పోలీసులను కోరింది. నిందితుడికి శిక్ష వేసి తనకు న్యాయం చేయాలని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది.దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'దిశ' కేసు2019 నవంబర్ 27న రాత్రి 9 గంటల సమయంలో దిశ దారుణ హత్యకు గురైంది. సాయంత్రం శంషాబాద్?లో తన ఇంటి నుంచి బయల్దేరి తొండుపల్లి బాహ్యవలయ రహదారి వద్దకు చేరుకున్న దిశ, తన ద్విచక్ర వాహనాన్ని రహదారి పక్కనే నిలిపి చికిత్స కోసం క్యాబ్?లో గచ్చిబౌలికి వెళ్లింది. అనంతరం రాత్రి 9 గంటలకు తిరిగి క్యాబ్?లో తొండుపల్లి గేట్ వద్దకు చేరుకుంది. దిశ వెళ్లే సమయంలోనే గమనించిన నిందితులు ప్రణాళిక ప్రకారం ఆమె ద్విచక్ర వాహనం వెనక టైరులో గాలి తీసేశారు. ద్విచక్ర వాహనం వద్దకు చేరుకున్న దిశ గాలి లేని విషయాన్ని గమనించి అక్కడే ఆగిపోయింది.పథకం ప్రకారమేనలుగురు నిందితుల్లో ఓ యువకుడు అక్కడికి చేరుకొని టైరులో గాలి నింపుకొని వస్తానని అక్కడి నుంచి బయల్దేరాడు. చాలా సేపటికి కానీ అతడు రాలేదు. ఆలోపు మిగతా ముగ్గురు దిశను బలవంతంగా జాతీయ రహదారి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలోకి తీసుకెళ్లి ఒకరి తర్వాత ఒకరు అత్యాచారం చేశారు. బలవంతంగా నోట్లో మద్యం కూడా పోశారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన దిశ ముక్కు, నోరు మూసి ఊపిరాడకుండా చేసి హతమార్చారు. అనంతరం మృతదేహాన్ని దుప్పటిలో చుట్టి లారీలో చటాన్?పల్లికి తీసుకెళ్లారు. వంతెన కింద మృతదేహాన్ని కాల్చివేశారు. 28వ తేదీ తెల్లవారుజామున అటు నుంచి వెళ్తున్న వ్యక్తి కాలిపోతున్న మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇవ్వగా, విషయం వెలుగులోకి వచ్చింది

సీఎం ఇలాకాలో బుల్డోజర్ల విధ్వంసం.. కొడంగల్‌లో 84 ఇళ్లు, దుకాణాలు కూల్చివేత

కొడంగల్: సీఎం రేవంత్ రెడ్డి ఇలాకా కొడంగల్‌లో బుల్డోజర్లు విధ్వంసం సృష్టిస్తున్నాయి. రోడ్ల విస్తరణ పేరుతో ఇల్లు, దుకాణాలను కూల్చివేస్తున్నారు. ఒక్క రూపాయి పరిహారం కూడా ఇవ్వకుండా పోలీసు బందోబస్తు మధ్య బుల్డోజర్లతో ఇండ్లను కూల్చివేస్తున్నారు. పైసా పైసా కూడబెట్టుకుని నిర్మించుకున్న ఇళ్లు, దుకాణాలు కళ్లముందే కూలిపోవడంతో అనేక కుటుంబాలు నిలువ నీడ లేక రోడ్డునపడు తున్నాయి.రోడ్డు విస్తరణ కోసం తమ ఇళ్లు, దుకాణాలు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రత్యామ్నాయంగా ఇళ్ల స్థలాలు కేటాయించడంతోపాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతున్నారు. ఎలాంటి పరిహారం ఇవ్వకుండా బుల్డోజర్లతో ఇళ్లు కూల్చివేయడంపై బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయిపరిహారం, ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నిరసనకు సిద్ధమైన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. దీంతో కూల్చివేతల ప్రాంతంలో భారీగా పోలీసు బందో బస్తు ఏర్పాటు చేశారు. పోలీసుల పహారా మధ్య బుల్డోజర్లతో కూల్చివేతలు కొనసాగుతున్నాయి.చిన్న



మండల కేంద్రంలో అంత పెద్ద రోడ్డు విస్తరణ ఎందుకని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు విస్తరణ అంత అవసరమైతే బైపాస్ రహదారి ఏర్పాటు చేస్తే సరిపోయేదని అంటున్నారు. ఉన్న రోడ్లను సరిగా అభివృద్ధి చేయలేని ప్రభుత్వం.. కొత్త రోడ్డు పేరుతో సీఎం నియోజకవర్గంలో పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడిపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించిన సొమ్ముతో నిర్మించుకున్న ఆశల సౌధాలు కళ్లముందే కూలిపోతుండటంతో బాధిత కుటుంబా లు తీవ్ర ఆవేదనకు గురవుతున్నాయి. ఇళ్లు, దుకాణాలు కోల్పోయిన కుటుంబా లకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుం డా కూల్చివేతలు చేపట్టడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పేదల ఇళ్లకు పరిహారం చెల్లించి, ప్రత్యామ్నాయ ంగా ప్లాట్లు కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బాధితులకు పరిహారం, ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే ఆందోళనకు శ్రీకారం చుడతామని ఆయన ప్రకటించారు. దీంతో కొడంగల్ నియోజకవర్గంలో కూల్చివేతల వ్యవహారం ఉద్రిక్తతకు దారితీస్తోంది

బహదూర్‌గూడ రైతుల కథ ది ప్యారడైజ్ సినిమా లాంటిదే



బహదూర్‌గూడ రైతులు భూమి మాది.. మేం దున్నుకుంటున్నం.. అని చాలా రోజుల నుంచి హక్కుల కోసం పోరాటం చేస్తున్నరని బీఆర్ఎస్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్‌లో భూములు కోల్పోతున్న బహదూర్‌పల్లి రైతులతో తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు.ఈ సమావేశంలో పాల్గొన్నపట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..నిన్న ది ప్యారడైజ్ సినిమా చూశామా..? ఆ సినిమాకు మా బహదూర్ గూడకు తేడా లేకుండా పోయింది. సినిమాలో వాళ్లమే మా హక్కులు మాకియ్యండి.. మా గుర్తింపు ఇయ్యండని కొట్లాడుతరు. మా భూమి కోసం మా భూమి మాదని గుర్తించడని కొట్లాడుతున్నం... బుల్లెట్ ట్రైన్ కోసం ఏ 40-50 ఎకరాలో అవసరముంటది.. 1000 ఎకరాలు పడ్తదా..? సరే రోజూ పండ్లు, పూలు, గులాబీ తోటల్లో పని చేస్తున్న మా రైతుల భూముల మీద కన్నుపడ్డది. మరి పక్కన కేఎల్ఆర్ భూమి ఉన్నది.. అక్కడ కన్ను పడ్తలేదు.. ఎందుకో..? ఆ ల్యాండ్ మన బహదూర్‌గూడలో లేదా..? ఖూ= భూమి నుండి బుల్లెట్ ట్రైన్ పోదా.. మన దాంట్లో నుండే పోతుందా బుల్లెట్ ట్రైన్ అని ప్రశ్నించారు. మనదే కనిపిస్తదా..? పేద్దోళ్ల పొట్ట కొట్టాలే.. పెద్దోళ్లను మాత్రం కాపాడాలే అని ఫైర్ అయ్యారు. హైడ్రా అదే పని చేస్తున్నదని మండిపడ్డారు.ఇవాళ రాష్ట్రంలో ముఖ్యమంత్రి బుల్లెట్ ట్రైన్ అంటున్నడు.. మేం అభివృద్ధికి వ్యతిరేకం కాదు.. బరాబర్ బుల్లెట్ ట్రైన్ కావాలి.. మన నియోజకవర్గంలో మెట్రో రైలు తీసుకొచ్చిందెవరు కేసీఆర్ కాదా.. అని ప్రశ్నించారు. దీన్ని మనం వ్యతిరేకిస్తలేం.. ఎంత అవసరమో గంతే తీసుకోండి అంటున్నం. .

ఈడీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ ఆందోళన

హైదరాబాద్ : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి () నివాసం, కార్యాల యాలతో పాటు సంబంధిత ప్రాంతాల్లో 2024 సెప్టెంబర్ 27, 28 తేదీల్లో ఈడీ (నిర్వహించిన సోదాలు, అనంతరం కొనసాగిన దర్యాప్తు వివరాలను వెల్లడించాలని బీఆర్ఎస్ నాయకులుడిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఎమ్మెల్సీలు శంబీపూర్ రాజు, నవీన్ రెడ్డి, ఎమ్మెల్యేలు వివేకానంద్ గౌడ్, సంజయ్, పార్టీ సీనియర్ నాయకులు తలసాని సాయి, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తో పాటు పలువురు ముఖ్య నాయకులు ఆందోళన నిర్వహించారు.ఈడీ కార్యాలయంలోకి వెళ్లి అధికారులకు వినతిపత్రం అందించేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు తొలుత అడ్డుకున్నారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు ఈడీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేయగా, అనంతరం అధికారులను కలిసి లేఖ అందించేందుకు పోలీసులు అనుమతించారు.



తెలంగాణలో స్థానికత అంశం - మరోసారి స్పష్టత ఇచ్చిన సుప్రీంకోర్టు

హైదరాబాద్ :తెలంగాణ స్థానికత విషయంలో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మరో సారి స్పష్టత ఇచ్చింది. తెలంగాణలో స్థానిక రిజ ర్వేషన్‌కు నాలుగేళ్ల రూల్ తప్పనిసరిగా ఉం డాలని పేర్కొంది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం నడుచుకోవాల్సిందేనని సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. గతంలో జస్టిస్ బీఆర్ గవాయ్ బెంచ్ ఇచ్చిన తీర్పును పునరుద్ఘాటించింది. తెలం గాణ స్థానిక రిజర్వేషన్‌కు నాలుగేళ్ల విద్యా భ్యాసం తప్పనిసరి నిబంధనను సవాల్ చేస్తూ జెల్ల అంకిత అనే విద్యార్థిని దాఖలు చేసిన పిటి షన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. నిబంధన ఏకపక్షంగా ఉందన్న పిటిషనర్? వాదనను జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం కొట్టివేసి ంది. ఎంబీబీఎస్ అర్హత పరీక్ష(నీట్)కు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదువుకుం టేనే స్థానికత వర్తిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం



చేసింది. ఈ వ్యవహారంలో గతంలో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవోను మరోసారి అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది.అసలు కథ మొదలైంది ఇక్కడ : వైద్య విద్యలో స్థానిక కోటా కింద ప్రవేశాలు పొందాలనుకున్న విద్యార్థులు నీట్ రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు స్వరాష్ట్రం తెలంగాణలో చదివి ఉండాలని ప్రభుత్వం గతంలో ఉత్తర్వులను జారీ చేసింది. అప్పుడే కొంతమంది విద్యార్థులు ఈ అంశంపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్? దాఖలు చేయగా, నిబంధనలను తప్పుబడుతూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది.దీనిపై తెలంగాణ ప్రభుత్వం నేరుగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో పిటిషన్? దాఖలు చేసింది. ఈ కేసు విచారణను చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విక్రమ్‌చంద్రన్‌ల ధర్మాసనం అన్ని అంశాలను పరిగణించి కొద్ది రోజుల పాటు తీర్పును రిజర్వ్ చేసింది. ఆగస్టు 05న వాదనలను విన్న అనంతరం విచారణను ముగిస్తున్నట్లు తెలిపిన న్యాయస్థానం, ఇంకేమైనా వాదనలుంటే ఆగస్టు 8లోపు లిఖితపూర్వకంగా సమర్పించాలని ఇరు వర్గాలను ఆదేశించింది.ప్రభుత్వంపై సీజేఐ ఆగ్రహం : స్థానికత సమస్యకు ప్రభుత్వమే పరిష్కార మార్గాలను చూపాలని, లేదంటే పిటిషన్‌ను డిస్మిస్ చేస్తామని జస్టిస్ గవాయ్ విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై ఘాటుగా స్పందించారు. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్‌శంకర్ నారాయణన్ పరిష్కార మార్గాలు చెప్పకుండా తాము వాదనలు వినిపించాలనుకుంటున్నట్లు ధర్మాసనంతో చెప్పారు.

జనరల్ న్యూస్

తిరువనంతపురంలో కోహ్లీ విశ్వరూపం.. ఖాతాలో ఎన్ని రికార్డులు చేరాయో తెలుసా



సెప్టెంబర్ 27న భారత్–వెస్టిండీస్ మధ్య జరిగిన తొలి వన్డేలో విరాట్ కోహ్లీ మరోసారి తనదైన శైలిలో బ్యాటింగ్ చేశాడు. ఆరంభాన్ని భారీ ఇన్నింగ్స్‌గా మలిచిన కోహ్లీ కీలక మైలురాయిని అందుకున్నాడు. వెటరన్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (ఎఅతీఫ్ ఖశీష్టశ్రీఅ) తన 55వ వన్డే శతకాన్ని అద్భుత రీతిలో పూర్తి చేశాడు. గుడాకేశ్ మోటీ బౌలింగ్‌లో లాంగ్–ఆన్ మీదుగా సిక్సర్ బాదుతూ కేవలం 74 బంతుల్లోనే సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు.కోహ్లీ ఇన్నింగ్స్‌లో దూకుడు స్పష్టంగా కనిపించింది. 8 ఫోర్లు, 7 సిక్సర్లతో పరుగుల వేగం 143.21గా నమోదైంది. అంతకుముందే సిక్సర్‌తో అర్ధశతకాన్ని పూర్తి చేసిన కోహ్లీ.. శతకాన్ని కూడా అదే తరహా దూకుడుతో సాధించాడు. ఈ క్రమంలో తన అద్భుతమైన వన్డే కెరీర్‌లో మరో ప్రత్యేక అధ్యాయాన్ని జోడించాడు. వెస్టిండీస్‌తో తొలి వన్డేలో కోహ్లీ సాధించిన రికార్డులు ఇవే.తాజా వన్డే సెంచరీతో విరాట్ కోహ్లీ లిస్ట్–ఏ క్రికెట్‌లో అత్యధిక శతకాలు సాధించిన బ్యాటర్ల జాబితాలో సచిన్ టెండూల్కర్ సరసన నిలిచాడు. వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో చేసిన సెంచరీ కోహ్లీ లిస్ట్–ఏ కెరీర్‌లో 60వ శతకంగా నమోదైంది. సచిన్ టెండూల్కర్ కూడా లిస్ట్–ఏ క్రికెట్‌లో 60 సెంచరీలు సాధించాడు.44 -- గ్రాహమ్ గూచ్40 -- గ్రేమ్ హిక్39 -- కుమార సంగక్కరఈ జాబితాలో దేశవాళీ, అంతర్జాతీయ 50 ఓవర్ల క్రికెట్ గణాంకాలు ఉంటాయి. అంతర్జాతీయ స్థాయిలో వచ్చిన తాజా సెంచరీతో కోహ్లీ తన స్థిరమైన బ్యాటింగ్ ప్రదర్శనకు మరో మైలురాయిని జోడించాడు.2) ఒకే జట్టుపై అత్యధిక వన్డే శతకాల విషయంలో..తిరువనంతపురంలో చేసిన సంఖ్య 10కి చేరింది. దీంతో శ్రీలంకపై ఉన్న అతడి 10 సెంచరీల రికార్డును సమం చేశాడు. వన్డేల్లో ఒకే జట్టుపై అత్యధిక సెంచరీలు:10 -- విరాట్ కోహ్లీ జం శ్రీలంక

బంగారం ధరల్లో ఊహించని మార్పు



బంగారం, వెండి ధరలు మళ్లీ యూటర్న్ తీసుకున్నాయి. వినియోగదారులకు ఊహించని విధంగా షాకిస్తున్నాయి. రోజురోజుకు తీపి కబురు చెబుతూ భారీగా దిగి వచ్చిన ధరలు.. ఒక్కసారిగా ఆందోళన కలిగిస్తున్నాయి. బంగారం, వెండి ధరలు ఎప్పుడు పెరుగుతాయో.. ఎప్పుడు తగ్గుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. నిన్న ఒక్క రోజే ధరలు భారీ స్థాయిలో పెరగడం కొనుగోలు దారుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. తులంపై సుమారు 3 వేల రూపాయలకుపైగా పెరిగింది. అదే విధంగా వెండిపై స్వల్పంగా పెరిగింది. తాజాగా సెప్టెంబర్ 23వ తేదీన 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద కొనసాగుతున్నాయి.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,510 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,560 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,670 వద్ద ట్రేడవుతోంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,20,110 వద్ద ట్రేడవుతోంది.ఇక వెండి ధరల విషయానికొస్తే.. రూ.2.50 లక్షల వద్ద కొనసాగుతోంది. అయితే బంగారం కంటే వెండి కొంత ఊరటనిస్తోంది. ధరలలో పెద్దగా ప్రభావం చూపడం లేదు.



ఏషియన్ గేమ్స్‌లో నేడు భారత్ షెడ్యూల్ ఇదే.

ఏషియన్ గేమ్స్ 2026 లో భారత్‌కు సెప్టెంబర్ 28 మరో కీలక రోజు. ఎనిమిదో రోజు ముగిసే సమయానికి భారత ఖాతాలో 37 పతకాలు ఉన్నాయి. తొమ్మిదో రోజు ఈ సంఖ్యను పెంచే అవకాశాలు పలు క్రీడల్లో కనిపిస్తున్నాయి. ముఖ్యంగా భారత క్రికెట్ జట్టు (ఘఖుఎ ×అఒఖు) పురుషుల విభాగంలో తన పోరాటాన్ని ప్రారంభించనుంది. శ్రేయస్ అయ్యర్ క్వార్టర్‌ఫైనల్ ఆడుతుంది. ఈ మ్యాచ్ ఉదయం 10 గంటలకు షెడ్యూల్ అయింది. మరోవైపు షూటింగ్‌లో మను భాకర్, ఈషా సింగ్, రాహి సర్నోబత్ పోటీ పడనున్నారు. బాక్సింగ్‌లో ప్రియా, కపిల్ పోఖరియా, లోవ్లినా బోర్గోహైన్ తమ తమ క్వార్టర్‌ఫైనల్ బౌట్లలో బరిలోకి దిగనున్నారు. అథ్లెటిక్స్‌లోనూ పలు మెడల్ ఈవెంట్లు ఉండటంతో భారత్ దృష్టి ఈ క్రీడలపై ఉంది.క్రికెట్‌లో అఫ్గానిస్థాన్‌తో జరిగే క్వార్టర్‌ఫైనల్ భారత్‌కు రోజులో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో భారత జట్టు టోర్నీలో తొలి మ్యాచ్ ఆడనుంది. క్వార్టర్‌ఫైనల్ విజయం తదుపరి దశకు వెళ్లేందుకు కీలకం కానుంది.టింగ్‌లో ఉదయం 6:10 గంటలకు మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగంలో మను భాకర్, ఈషా సింగ్, రాహి సర్నోబత్ క్వాలిఫికేషన్ పోటీలో పాల్గొంటారు. అర్హత సాధిస్తే ఉదయం 10:45 గంటలకు వ్యక్తిగత ఫైనల్‌లోనూ పోటీ చేసే అవకాశం ఉంది. ట్రాప్ విభాగాల్లోనూ భారత షూటర్లు బరిలో ఉంటారు.బాక్సింగ్‌లో మధ్యాహ్నం 2:15 గంటలకు ప్రియా 60 కేజీల క్వార్టర్‌ఫైనల్‌లో తజికిస్థాన్‌కు చెందిన మిజ్గోనా సమడోవాతో తలపడనుంది. 3:45 గంటలకు కపిల్ పోఖరియా 90 కేజీల విభాగంలో దక్షిణ కొరియాకు చెందిన కిమ్ గిచేతో పోటీ పడతాడు. సాయంత్రం 4 గంటలకు లోవ్లినా బోర్గోహైన్ 75 కేజీల క్వార్టర్‌ఫైనల్‌లో దక్షిణ కొరియా బాక్సర్ సియోంగ్ సుయెయోన్‌ను ఎదుర్కొంటుంది.అథ్లెటిక్స్‌లో పలు మెడల్ ఈవెంట్లు ఉన్నాయి. అవినాష్ సేబుల్ పురుషుల 3000 మీటర్ల స్టీపుల్‌చేజ్ ఫైనల్‌లో పాల్గొంటాడు. శ్రీశంకర్ మురళి లాంగ్ జంప్ ఫైనల్‌లో బరిలోకి దిగనున్నాడు. పురుషుల

సెంచరీలతో చెలరేగిన కోహ్లీ, గిల్.. తొలి వన్డేలో భారత్ ఘన విజయం..

భారత్ ముందు 296 పరుగుల విజయ లక్ష్యం నిలిచింది. ఛేదనలో టీమిండియా ఆరంభం నుంచి లక్ష్యంపై దృష్టి పెట్టింది. వికెట్లు కాపాడుకుంటూ పరుగుల వేగాన్ని కొనసాగించిన భారత బ్యాటర్లు స్కోరును వేగంగా పెంచారు. చివరకు 41.4 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి 300 పరుగులు సాధించారు. ఫలితంగా భారత్ 8 వికెట్ల తేడాతో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. వినియోగించుకుంది. స్కోర్‌బోర్డుపై 295/7 నమోదు చేసింది. భారత బౌలర్లు ఏడు వికెట్లు పడగొట్టినా, ప్రత్యర్థి జట్టు 296 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది.భారత్ ఇన్నింగ్స్‌లో పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపించింది. 296 పరుగుల లక్ష్యాన్ని చేరేందుకు 42 ఓవర్లకు కూడా వెళ్లాల్సిన అవసరం రాలేదు. 41.4 ఓవర్ల వద్దే టీమిండియా 300 పరుగుల మార్కును అందుకుంది. రెండు వికెట్లు మాత్రమే కోల్పోవడం ద్వారా ఛేదనలో భారత బ్యాటింగ్ స్థిరత్వం స్పష్టమైంది. 42వ ఓవర్‌లోని మూడో, నాలుగో బంతులకు విరాట్ కోహ్లీ వరుసగా రెండు సిక్సర్లు బాది భారత్‌కు విజయాన్ని అందించాడు. 296 పరుగుల లక్ష్యాన్ని 50 బంతులు మిగిలి ఉండగానే ఛేదించి, భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించింది. కోహ్లీ 130 పరుగులతో నాటౌట్‌గా నిలవగా, రుతురాజ్ గైక్వాడ్ 12 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.ఈ విజయంతో కోహ్లీ తన 86వ అంతర్జాతీయ సెంచరీని పూర్తి చేసుకోవడంతో పాటు, వన్డేలలో 15,000 పరుగులు చేసిన ప్రపంచంలోని రెండవ బ్యాట్స్‌మన్‌గా కూడా నిలిచాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 108 బంతుల్లో 110 పరుగులు చేసి తన 10వ వన్డే సెంచరీని నమోదు చేశాడు. గిల్ 13 ఫోర్లు, ఒక సిక్స్ కొట్టాడు.తొలి వన్డేలో 8 వికెట్ల విజయం భారత్‌కు సిరీస్ ఆరంభాన్ని విజయవంతంగా మార్చింది. వెస్టిండీస్ 50 ఓవర్లలో 295/7తో పోరాడే స్కోరు నమోదు చేసినా, భారత బ్యాటింగ్ యూనిట్ లక్ష్యాన్ని వేగంగా అధిగమించింది. 300/2తో ఇన్నింగ్స్ ముగించడంతో మ్యాచ్ ఫలితం స్పష్టమైంది.



వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో భారత క్రికెట్ జట్టు (ఘఖుఎ ×అఒఖు) అదరగొట్టింది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు (ఔవర్ ×అఒఔం) నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 295 పరుగులు చేసింది. దీంతో వెస్టిండీస్ నిర్దేశించిన 295 పరుగుల స్కోరును భారత్ మరో 8.2 ఓవర్లు మిగిలి ఉండగానే అధిగమించడం ఈ మ్యాచ్‌లో కీలక అంశంగా నిలిచింది.తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 50 ఓవర్ల కోటాను పూర్తిగా

పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి గుడ్ న్యూస్.. ఒకేసారి అకౌంట్లోకి రూ.10 లక్షలు..




దేశంలోని ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. పీఎఫ్ వేతన పరిమితిని రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. దీని వల్ల కొత్తగా 51 లక్షల మంది ఉద్యోగులకు పీఎఫ్ ప్రయోజనాలు దక్కనున్నాయి. చివరిసారిగా 2014లో రూ.7500 నుంచి రూ.15 వేలకు పీఎఫ్ శాలరీ లిమిట్ పెంచారు. ఇప్పుడు 12 ఏళ్ల తర్వాత ఒకేసారి రూ.10 వేలు పెంచి రూ.25 వేలుగా నిర్ణయించారు. దీంతో రూ.25 వేల వరకు జీతం పొందేవారు తప్పనిసరిగా పీఎఫ్ పరిధిలోకి రానున్నారు. వారికి కూడా పెన్షన్, జీవిత బీమా ప్రయోజనాలు లభించనున్నాయి. అయితే పీఎఫ్ వేతన పరిమితి పెరగడం వల్ల ఉద్యోగులకు ఏయే లాభాలు ఉంటాయనే విషయాలు ఇప్పుడు చూద్దాం.బీమా సౌకర్యం రూ.10 లక్షలకు పెరుగుతుందా..?
పీఎఫ్ శాలరీ లిమిట్ రూ.25 వేలకు పెంచేందుకు బుధవారం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. త్వరలోనే దీనిపై అధికారిక ఉత్తర్వులు జారీ కానున్నాయి. అయితే దీని వల్ల పెన్షన్లు, బీమా పరిమితి కూడా పెరిగే అవకాశముంది. పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి కేంద్రం పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే. పదేళ్ల సర్వీస్ పూర్తి చేసినవారికి 60 ఏళ్ల తర్వాత ప్రతీ నెలా పించన్ అందుతుంది. ఈ పించన్ ఎంత అందుతుందనేది మీ శాలరీని బట్టి ఉంటుంది. శాలరీ ఎక్కువ ఉంటే పెన్షన్ సొమ్ము ఎక్కువ అందుతుంది. ఇప్పుడు శాలరీ లిమిట్‌ను పెంచడం వల్ల పెన్షన్ సొమ్ము కూడా ఆటోమేటిక్‌గా పెరగనుంది. దాదాపు 67 శాతం వరకు పెన్షన్ సొమ్ము పెరిగే అవకాశం ఉంది. ఇక పీఎఫ్ ఖాతాదారులకు కేంద్రం లైఫ్ ఇన్సూరెన్స్ ప్రయోజనం అందిస్తోంది. ప్రస్తుతం దీని పరిమితి రూ.7 లక్షలుగా ఉండగా.. ఇప్పుడు రూ.10.50 లక్షలకు పెరుగుతుందని అంచనా. ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసిన తర్వాత దీనిపై స్పష్టత రానుంది.
పెన్షన్ కూడా పెరిగే అవకాశం
ప్రస్తుతం ఉన్న రూ.15 వేల పరిమితి ఆధారంగా బీమా పరిమితిని నిర్ణయిస్తున్నారు. ఇప్పుడు రూ.25 వేలకు పెరగడం వల్ల బీమా సొమ్ము కూడా పెరుగుతుంది. ప్రస్తుత ఈపీఎఫ్ఓ నిబంధనల ప్రకారం ఉద్యోగి సర్వీసులో ఉన్నప్పుడు మరణిస్తే కనీసం రూ.2.5 లక్షలు, గరిష్టంగా రూ.7 లక్షలు కుటుంబసభ్యులకు అందుతుంది. అదే విధంగా పెన్షన్ కూడా పెరుగుతుంది. ప్రస్తుతం కనీస పెన్షన్ రూ.వెయ్యిగా ఉండగా.. జీతంను బట్టి

మహిళలు ఎక్కువగా కొనే ఈ వస్తువు డీమార్ట్‌లో ఎందుకుండదు.. ఈ సీక్రెట్ తెలిస్తే..



నిత్యావసర సరుకులు, కిరాణా సామాగ్రి నుంచి బట్టల వరకు బడ్జెట్ ధరల్లో కొనుగోలు చేయాలంటే సామాన్యులకు గుర్తొచ్చే తొలి పేరు డీమార్ట్. గ్రాసరీస్, డిటర్జెంట్లు, కిచెన్ వేర్ నుంచి సాధారణ టీ-షర్టులు, నైటీల వరకు అన్నీ లభించే ఈ మెగా స్టోర్‌లో ఒక వస్తువు మాత్రం అస్సలు కనిపించదు. అది ఏంటంటే.. చీరలు .. మీరు సరిగ్గా గమనిస్తే దాదాపు ఏ బ్రాంచ్‌లోనూ చీరల కౌంటర్లు ఉండవు. దేశంలో అతిపెద్ద రిటైల్ నెట్‌వర్క్ కలిగిన డీమార్ట్, భారతీయ సంస్కృతిలో భాగమైన చీరల విక్రయానికి ఎందుకు ప్రాధాన్యత ఇవ్వదు? దీని వెనుక బలమైన రిటైల్ మేనేజ్‌మెంట్ వ్యూహం దాగుంది.వేగంగా అమ్ముడవ్వడం
డీమార్ట్ ప్రైమరీ ఫోకస్ ఎప్పుడూ ఫాస్ట్ మూవింగ్ వస్తువులపైనే ఉంటుంది. స్టాక్ ఎంత త్వరగా షెల్ఫ్ ఖాళీ చేసి క్యాష్‌గా మారితే డీమార్ట్‌కు అంత లాభం. చీరలు ఆ కేటగిరీ కిందకు రావు. ఒక చీర అమ్ముడవ్వడానికి వారాలు, ఒక్కోసారి నెలల సమయం పట్టొచ్చు.
కస్టమర్ సెలెక్షన్ ప్రాసెస్
సాధారణ బట్టలు లేదా వస్తువులను కస్టమర్లు నేరుగా చూసి ట్రాలీలో వేసుకుంటారు. కానీ చీరల కొనుగోలు ప్రక్రియ వేరు. మడతలు తీసి చూడటం, శరీరంపై వేసుకుని చెక్ చేసుకోవడం, కలర్ మ్యాచ్ చేయడం వంటివి ఉంటాయి. దీనికి ప్రత్యేకంగా సేల్స్ సిబ్బంది ఉండాలి. ఇది డీమార్ట్ తక్కువ ఖర్చుల విధానానికి పూర్తి విరుద్ధం.
రకరకాల డిజైన్లు -- డెడ్ స్టాక్ భయం
చీరల్లో వందల రకాల క్లాత్‌లు, డిజైన్లు, ఫ్యాషన్ పోకడలు ఉంటాయి. ఈ సీజన్‌లో ట్రెండ్‌గా ఉన్న మోడల్ వచ్చే సీజన్‌కు పాతబడిపోతుంది. అమ్ముడవకుండా మిగిలిపోయే దుస్తుల వల్ల వచ్చే నష్టాన్ని డీమార్ట్ అస్సలు భరించదు.ఫ్లోర్ స్పేస్ వ్యాల్యూడీమార్ట్‌లో ప్రతి చదరపు అడుగు స్థలానికి ఒక నిర్దిష్టమైన రెవెన్యూ టార్గెట్ ఉంటుంది. చీరల స్టాక్‌ను విస్తారంగా ప్రదర్శించడానికి ఎక్కువ స్థలం కేటాయిస్తే, ఆ స్థలంలో వచ్చే రాబడి తగ్గిపోతుంది. అదే స్థలంలో నిత్యావసరాలు పెడితే నిమిషాల్లో అమ్ముడవుతాయి.రిటైల్ వ్యాపారంలో ఏది అమ్మాలి అనేదాని కంటే తమ బిజినెస్ మోడల్‌కు సరిపడనిదాన్ని ధైర్యంగా దూరం



అప్పుడు అందంగాలేనని నో చెప్పారు.

గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్లు కూడా చాలామందే ఉన్నారు. అలాంటి వారిలో ఒకరు శోభిత ధూళిపాళ్ల.మోడలింగ్ నుంచి సినీ రంగంలోకి వచ్చిన శోభిత.. తన అందం, నటన, విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్నారు. కెరీర్ ప్రారంభంలో తనకు ఎదురైన ఓ చేదు అనుభవం గురించి ఆమె గతంలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. శోభిత తన కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకుంటూ.. ఓ ప్రముఖ బ్రాండ్ యాడ్ కోసం ఆడిషన్‌కు వెళ్లిన సమయంలో తనను ఎంపిక చేయలేదని తెలిపారు. తాను అందంగా, ఆకర్షణీయంగా లేనని భావించి కనీసం బ్యాక్‌గ్రౌండ్ మోడల్‌గా కూడా తీసుకోలేదని ఆమె అన్నారుమోడలింగ్ నుంచి సినీ రంగంలోకి వచ్చిన శోభిత.. తన అందం, నటన, విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్నారు. కెరీర్ ప్రారంభంలో తనకు ఎదురైన ఓ చేదు అనుభవం గురించి ఆమె గతంలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. శోభిత తన కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకుంటూ.. ఓ ప్రముఖ బ్రాండ్ యాడ్ కోసం ఆడిషన్‌కు వెళ్లిన సమయంలో తనను ఎంపిక చేయలేదని తెలిపారు. తాను అందంగా, ఆకర్షణీయంగా లేనని భావించి కనీసం బ్యాక్‌గ్రౌండ్ మోడల్‌గా కూడా తీసుకోలేదని ఆమె అన్నారుతనను ఒకప్పుడు తిరస్కరించిన అదే బ్రాండ్‌కు కొన్నేళ్ల తర్వాత బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేసే అవకాశం శోభితకు లభించింది. ఈ విషయాన్ని ఆమె గతంలో ఎంతో ఆనందంగా పంచుకున్నారు. "అప్పుడు నన్ను అందంగా, ఆకర్షణీయంగా లేనని భావించి బ్యాక్‌గ్రౌండ్ మోడల్‌గా కూడా ఎంపిక చేయలేదు. కానీ మూడేళ్ల తర్వాత అదే బ్రాండ్‌కు నేను బ్రాండ్ అంబాసిడర్‌గా సైన్ చేశాను" అంటూ తన అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు.తనను ఒకప్పుడు తిరస్కరించిన అదే బ్రాండ్‌కు కొన్నేళ్ల తర్వాత బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేసే అవకాశం శోభితకు లభించింది. ఈ విషయాన్ని ఆమె గతంలో ఎంతో ఆనందంగా పంచుకున్నారు. "అప్పుడు నన్ను అందంగా, ఆకర్షణీయంగా లేనని భావించి బ్యాక్‌గ్రౌండ్ మోడల్‌గా కూడా ఎంపిక చేయలేదు. కానీ మూడేళ్ల తర్వాత అదే బ్రాండ్‌కు నేను బ్రాండ్ అంబాసిడర్‌గా సైన్ చేశాను" అంటూ తన అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు.అంతేకాదు.. ప్రముఖ బాలీవుడ్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్‌తో కలిసి షాంపూ యాడ్‌లో నటించే అవకాశం కూడా తనకు లభించిందని శోభిత తెలిపారు. ఒకప్పుడు తనను తిరస్కరించిన పరిస్థితుల నుంచి అదే స్థాయికి ఎదగడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆమె పేర్కొన్నారు. మోడలింగ్ రంగంలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న శోభిత.. ఆ తర్వాత సినిమాల్లోకి అడుగుపెట్టారు. తెలుగు సినిమా గూఢచారితో ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఈ సినిమాలో ఆమె నటనకు మంచి స్పందన లభించింది.అంతేకాదు.. ప్రముఖ బాలీవుడ్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్‌తో కలిసి షాంపూ యాడ్‌లో నటించే అవకాశం కూడా తనకు లభించిందని శోభిత తెలిపారు. ఒకప్పుడు తనను తిరస్కరించిన పరిస్థితుల నుంచి అదే

సినీ
ఇండస్ట్రీలోకి అడుగుపెట్టడం అంత ఈజీ కాదు. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో అందం, గ్లామర్, లుక్స్‌కు చాలా ప్రాధాన్యత ఉంటుంది. దీంతో కెరీర్ ప్రారంభంలో చాలామంది నటీమణులు ఎన్నో తిరస్కరణలు, విమర్శలు, అవమానాలను ఎదుర్కొంటారు. అయితే అలాంటి మాటలనే స్ఫూర్తిగా తీసుకుని తమకంటూ ప్రత్యేక



బాబోయ్.. మిరపకాయ్ హీరోయిన్ ఎంత మారిపోయింది

మాస్ మహారాజా రవితేజ కెరీర్‌లో ప్రత్యేకంగా గుర్తుండిపోయే చిత్రాల్లో 'మిరపకాయ్' ఒకటి. హరీశ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా 2011లో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. రవితేజ తనదైన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకోగా.. ఈ సినిమాలో రిచా గంగోపాధ్యాయ్, దీక్షా సేథ్ హీరోయిన్లుగా నటించారు. 'మిరపకాయ్' తర్వాత దీక్షా సేథ్‌కు తెలుగులో మరిన్ని అవకాశాలు వచ్చాయిఅంతకుముందే 'వేదం' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఆమె.. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించింది. అయితే కెరీర్‌లో ఎక్కువ కాలం కొనసాగకుండా క్రమంగా సినిమాలకు దూరమైంది. తెలుగులో ఆమె చివరిగా 'రెబెల్' సినిమాలో కనిపించింది. అనంతరం హిందీ, కన్నడ భాషల్లోనూ సినిమాలు చేసింది. అయితే 2017 తర్వాత దీక్షా సేథ్ సినిమాల్లో పెద్దగా కనిపించలేదు. కొత్త ప్రాజెక్టులకు సైన్ చేస్తున్నట్లు కూడా ఎలాంటి అధికారిక సమాచారం లేకపోవడంతో.. ఆమె పూర్తిగా నటనకు దూరంగా ఉన్నట్టుగా తెలుస్తోంది.అంతకుముందే 'వేదం' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఆమె.. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించింది. అయితే

కొండగట్టు అంజన్నను దర్శించుకుని.. హనుమాన్ దీక్షను స్వీకరించిన హీరో వరుణ్ తేజ్



టాలీవుడ్ హీరో, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హనుమాన్ దీక్షను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదివారం (సెప్టెంబర్ 27) కొండగట్టు అంజన్న దేవాలయానికి వెళ్లిన అతను అక్కడ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాధికారులు వరుణ్ కు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అలాగే దర్శనానంతరం అతనికి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనం అందజేశారు. కాగా వరుణ్ తేజ్ తో పాటు కొరియన్ కనకరాజు సినిమా దర్శకుడు మేర్లపాక గాంధీ, ప్రముఖ హాస్య నటుడు సత్య కూడా అంజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ దీక్షను స్వీకరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. కాగా ఈ ముగ్గురి కాంబినేషన్ లో ఇటీవలే కొరియన్ కనకరాజు అనే సినిమా వచ్చిన సంగతి తెలిసిందే. ఆగస్టు 7న విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టింది. ముఖ్యంగా వరుస పరాజయాలతో సతమతమవుతోన్న వరుణ్ కు ఒక బిగ్ రిలీఫ్ ఇచ్చింది. అలాగే డైరెక్టర్ మేర్లపాక గాంధీకి కూడా ఈ మూవీ ఒక మంచి సాలిడ్ హిట్ అందించింది. ఇక ఎప్పటిలాగే కమెడియన్ సత్య తనదైన నటనతో అదరగొట్టాడు. ఈ నేపథ్యంలో ముగ్గురూ కలిసి ఒకేసారి కొండగట్టు అంజన్నను దర్శించుకున్నారు. అలాగే హనుమాన్ దీక్షను స్వీకరించారు.కాగా థియేటర్లలో సూపర్ హిట్ గా నిలిచిన కొరియన్ కనకరాజు సినిమా ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో సెప్టెంబర్ 4 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. ఇక కొరియన్ కనకరాజు తర్వాత బరి అనే సినిమా చేయనున్నాడు వరుణ్ తేజ్. కమిటీ కుర్రాళ్లు సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న డైరెక్టర్ యదు వంశీ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. వాలీబాల్ నేపథ్యంలో స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా ఈ మూవీ తెరకెక్కనుంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక స్వయంగా



ఆదర్శ కుటుంబం నుంచి ఫస్ట్ సింగిల్ వచ్చేసింది.

విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఆదర్శ కుటుంబం'. ఈ సినిమాకు 'హౌస్ నెంబర్ 47' అనేది ట్యాగ్ లైన్‌గా వ్యవహరిస్తోంది. వీరిద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో ప్రేక్షకులు , అభిమానుల్లో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్రబృందం ప్రమోషన్ల వేగాన్ని పెంచింది. అందులో భాగంగా ఈ చిత్రం నుండి మొదటి పాట అయిన 'నారాయణమ్మ' సింగిల్‌ను తాజాగా విడుదల చేశారు. ఈ పాట సంగీత ప్రియులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.
రామజోగయ్య శాస్త్రి అందించిన అర్థవంతమైన సాహిత్యం, ప్రభ , రామ్ ఆలపించిన తీరు, అలాగే థమన్ కంపోజ్ చేసిన బాణీలు ఈ పాటను పర్ఫెక్ట్ ఫ్యామిలీ మెలోడీగా నిలబెట్టాయి. ఈ సినిమాలో వెంకటేష్ సరసన కథానాయికగా శ్రీనిధి శెట్టి నటిస్తోంది. అలాగే నారా రోహిత్, నివేదా పేతురాజ్, పూజిత పొన్నాడ, రావు రమేష్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత సూర్యదేవర రాధాకృష్ణ (చిన్నబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని 'ఆదర్శ కుటుంబం' చిత్రం అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ విజయాన్ని సిద్ధమవుతోంది. ప్రమోషన్ల భాగంగా వచ్చిన ఈ మొదటి పాట సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచింది.



రణబాలి నుంచి క్రేజీ అప్డేట్.. నాలుగు ఎపిసోడ్స్‌తో డాక్యుమెంట్ సిరీస్..

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జంట నటిస్తున్న తాజా పిరియాడిక్ యాక్షన్ డ్రామా చిత్రం 'రణబాలి'. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా విజయదశమి కానుకగా అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన 'ఎందయ్యా సామి' పాట మంచి ఆదరణ పొందిన నేపథ్యంలో, మేకర్స్ సరికొత్త ప్రమోషనల్ స్ట్రాటజీని తెరపైకి తెచ్చారు.సాధారణంగా సినిమాల ప్రమోషన్లు అంటే టీజర్లు, ట్రైలర్లు, సాంగ్స్‌కే పరిమితమవుతాయి. కానీ 'రణబాలి' టీమ్ దానికి భిన్నంగా ఆలోచించి 'రణబాలి: నెవర్ ఫర్గెట్ – ది ట్రూత్' పేరుతో నాలుగు ఎపిసోడ్ల ప్రత్యేక డాక్యుమెంటరీ సిరీస్‌ను ప్రకటించింది. దాదాపు రెండేళ్ల పాటు లోతైన పరిశోధన చేసి, చరిత్ర పుటల్లో కనుమరుగైపోయిన 150 సంవత్సరాల క్రితం నాటి నిజాలను వెలికితీయడమే ఈ డాక్యుమెంటరీ ముఖ్య ఉద్దేశమని చిత్రబృందం తెలిపింది. సాధారణంగా సినిమాల ప్రమోషన్లు అంటే టీజర్లు, ట్రైలర్లు, సాంగ్స్‌కే పరిమితమవుతాయి. కానీ 'రణబాలి' టీమ్ దానికి భిన్నంగా ఆలోచించి 'రణబాలి: నెవర్ ఫర్గెట్ – ది ట్రూత్' పేరుతో నాలుగు ఎపిసోడ్ల ప్రత్యేక డాక్యుమెంటరీ సిరీస్‌ను ప్రకటించింది. దాదాపు రెండేళ్ల పాటు లోతైన పరిశోధన చేసి, చరిత్ర పుటల్లో కనుమరుగైపోయిన 150 సంవత్సరాల క్రితం నాటి నిజాలను వెలికితీయడమే ఈ డాక్యుమెంటరీ ముఖ్య ఉద్దేశమని చిత్రబృందం తెలిపింది."మనకు చెప్పబడిన చరిత్ర ఒకటైతే.. నిజంగా జరిగిన దారుణం మరొకటి" అనే కాన్సెప్ట్‌తో ఈ సిరీస్‌ను యూట్యూబ్‌లో ఉచితంగా అందుబాటులోకి తెస్తున్నారు. ఈ సిరీస్‌లోని 4 ఎపిసోడ్లు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఎపిసోడ్ 1: 'ది ఫామైన్ వి ఫర్గోట్' (సెప్టెంబర్ 28): బ్రిటీష్ పాలనలో జరిగిన కృత్రిమ కరువు , మానవ నిర్మిత విధ్వంసంపై ఆధారపడి ఉంటుంది."మనకు చెప్పబడిన చరిత్ర ఒకటైతే.. నిజంగా జరిగిన దారుణం మరొకటి" అనే కాన్సెప్ట్‌తో ఈ సిరీస్‌ను యూట్యూబ్‌లో ఉచితంగా అందుబాటులోకి తెస్తున్నారు. ఈ సిరీస్‌లోని 4 ఎపిసోడ్లు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఎపిసోడ్ 1: 'ది ఫామైన్ వి ఫర్గోట్' (సెప్టెంబర్ 28): బ్రిటీష్ పాలనలో జరిగిన కృత్రిమ కరువు , మానవ నిర్మిత విధ్వంసంపై ఆధారపడి ఉంటుంది.ఎపిసోడ్ 2: 'ది హిస్టరీ వి ఫర్గోట్' (సెప్టెంబర్ 30): నాటి సమాజం ఎదుర్కొన్న పరిస్థితులు , పరిణామాలను వివరిస్తుంది. ఎపిసోడ్ 3: 'ది మెన్ వి ఫర్గోట్' (అక్టోబర్ 2): తెల్లదొరల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన మరుగునపడిన వీరుల కథనం. ఎపిసోడ్ 4: 'ది లాస్ట్ లోడ్': దీనికి సంబంధించిన తేదీని త్వరలోనే ప్రకటించనున్నారు.

వెంకీ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్.. ఆదర్శ కుటుంబం విడుదల వాయిదా



విక్టరీ వెంకటేష్, త్రివిక్రమ్ శ్రీనివాస్‌ల ఎంటర్‌టైనర్ మరో వారం ఆలస్యంగా ప్రేక్షకుల ముందుకు విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రూపొందుతోన్న భారీ వినోదాత్మక చిత్రం 'ఆదర్శ కుటుంబం --ూఖ47' విడుదల తేదీ మారింది. తొలుత ప్రకటించిన తేదీ కంటే వారం ఆలస్యంగా, ఈ చిత్రాన్ని అక్టోబర్ 9, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.
ప్రేక్షకులకు సంపూర్ణ వినోదానుభూతిని అందించాలనే ఉద్దేశంతో చిత్ర విడుదలను వారం రోజుల పాటు వాయిదా వేయాలని చిత్ర బృందం నిర్ణయించింది. ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. మధ్యతరగతి కుటుంబ నేపథ్యంలో వెంకటేష్ పాత్రను పరిచయం చేస్తూ.. హాస్యం, భావోద్వేగాలు, యాక్షన్ అంశాలతో టీజర్ ఆకట్టుకుంది. ఈ నేపథ్యంలో సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి నెలకొంది.
త్రివిక్రమ్ శ్రీనివాస్ రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, సత్య, బ్రహ్మాజీ, వెన్నెల కిశోర్ తదితరులు కీలక

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.